విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



విజయవాడ - చెన్నైల మధ్య వందేభారత్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ తమిళనాడులను కలుపుతున్న మొదటి వందే భారత్ రైలు. రెగ్యులర్ రైలు సర్వీసులోని అన్ని తరగతులలో టికెట్ బుకింగ్ ప్రారంభించబడింది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి మూడవ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాన మంత్రి . నరేంద్ర మోదీ సెప్టెంబర్ 2023న జెండా ఊపి ప్రారంభిస్తారు. భారతీయ రైల్వేల గర్వకారణమైన ఈ రైలు రెండు ప్రధాన దక్షిణాది రాజధానులైన విజయవాడ చెన్నైలను కలుపుతుంది. ముఖ్యంగా ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తమిళనాడు ఆంధ్రప్రదేశ్ మధ్య మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు. ఈ స్వదేశీ సెమీ హైస్పీడ్ రైలు విజయవాడ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమవుతుంది చెన్నై నగరంలోని పురట్చి తలైవర్ డా.ఎం.జి. రామచంద్రన్ సెంట్రల్ రైల్వే స్టేషన్‌తోఅనుసంధానించబడుతుంది. మార్గ మధ్యలో ఈ రైలు తెనాలి, ఒంగోలు, నెల్లూరు రేణిగుంట రైల్వే స్టేషన్లలో ఆగుతున్నది. రైలు ప్రయాణికులు రెండు దిశలలోని నగరాలకు ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తుంది. విజయవాడ మరియు చెన్నై మధ్య దూరాన్ని 6 గంటల 40 నిమిషాల స్వల్ప వ్యవధిలో పూర్తి చేయబడుతుంది. ముఖ్యంగా ఈ రైలు రేణిగుంట మీదుగా ప్రయాణిస్తూ రెండు రాష్ట్రాల నుండి యాత్రికులకు తిరుపతి ఆలయ పట్టణాన్ని సందర్శించడానికిఅవకాశంకల్పిస్తుంది ఈ రైలు ఈ మార్గంలో విజయవాడ చెన్నై మధ్య అత్యంత వేగవంతమైన అనుసంధానిస్తుంది. సరికొత్త అత్యాధునిక సాంకేతిక లక్షణాలతో నిండిన ఈ రైలు రెండు దక్షిణాది రాష్ట్రాలలోని ప్రయాణీకులకు అత్యంత అనుకూలమైన, సౌకర్యవంతమైన సురక్షితమైన ప్రయాణ ఎంపికను అందిస్తుంది. ఉపాధి అవకాశాలను విస్తరించడం ద్వారా రెండు దక్షిణాది రాష్ట్రాల ప్రజల మధ్య పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడం ద్వారా ఈ ప్రాంతంలోని ప్రజల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఇది ఊతం ఇస్తుంది. విజయవాడ - చెన్నై -విజయవాడ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ రైలు సర్వీస్ 25 సెప్టెంబర్ 2023 నుండి ప్రారంభం కానున్నది .ఈ రైలు 8 కోచ్‌లతో (7ఏసి చైర్ కార్ కోచ్‌లు 1 ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ కోచ్) 530 ప్రయాణీకుల సీట్ల సామర్థ్యంతో రూపొందించబడింది. ఈ రైలు మంగళవారం మినహా వారంలో 6 రోజులు సర్వీసులో ఉంటుంది. రెండు దిశలలో రైలు సర్వీస్ యొక్క రైలు సమయాలు క్రింది విధంగా ఉన్నాయి:రైలు నం. 20677 ఎమ్. జి. ఆర్ చెన్నై సెంట్రల్ - విజయవాడ స్టేషన్ రైలు నం. 20678 విజయవాడ - ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ 05:30, ఎమ్. జి. ఆర్ చెన్నై సెంట్రల్ 22:00,07:05/07:10 రేణిగుంట జంక్షన్ 20:05/20:10, 08:39/08:40 నెల్లూరు 18:19/18:20, 10:09/10:10 ఒంగోలు17:03/17:04, 11:21/11:22 తెనాలి జంక్షన్ 15:49/15:50, 12:10 విజయవాడ 15:20, ఐ.ఆర్.సి. టి.సి. వెబ్‌సైట్ ద్వారా రిజర్వేషన్ కౌంటర్ల వద్ద ఛార్జీల పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. క్యాటరింగ్ ఛార్జీలు ఐచ్ఛికం మరియు టిక్కెట్లను బుక్ చేసేట ప్పుడు ఎంచుకోవచ్చును. రైలు ప్రారంభం గమ్యస్థాన స్టేషన్ నుండి ఛార్జీలు క్రింది విధంగా ఉన్నాయి : విజయవాడ నుండి ఎమ్. జి. ఆర్ చెన్నై సెంట్రల్‌కు క్యాటరింగ్ ఛార్జీతో సహా ఏ. సి. చైర్ కార్ ఛార్జీ రూ. 1420 ఎగ్జిక్యూటివ్ క్లాస్ ధర రూ. 2630. అదేవిధంగా,ఎమ్. జి. ఆర్ చెన్నై సెంట్రల్ నుండి విజయవాడకు క్యాటరింగ్ ఛార్జీతో సహా ఏ.సి చైర్ కార్ ఛార్జీ రూ. 1320 ఎగ్జిక్యూటివ్ తరగతి ధర రూ. 2540. విజయ వాడ నుండి ఎమ్. జి. ఆర్ చెన్నై సెంట్రల్‌కు క్యాటరింగ్ ఛార్జీను మినహాయిస్తే ఏ.సి. చైర్ కార్ ఛార్జీ రూ.1135 ఎగ్జిక్యూటివ్ క్లాస్ ధర రూ. 2280. అదేవిధంగా, ఎమ్. జి. ఆర్ చెన్నై సెంట్రల్ నుండి విజయవాడకు క్యాటరింగ్ ఛార్జీను మినహాయిస్తే ఏ.సి.చైర్ కార్ ఛార్జీ రూ. 1135 ఎగ్జిక్యూటివ్ క్లాస్ ధర రూ.2280.

కాకొల్లువారిపల్లెలో గర్జించిన మహిళలు
ముఖ్యమంత్రి చిత్రపటానికి మండిపడ్డ మేకపాటి
101 టెంకాయలతో మొక్కులు తీర్చుకున్న టిడిపి శ్రేణులు

విశాలాంధ్ర - వరికుంటపాడు : రాష్ట్రంలో అటవిక పాలన సాగుతుందని , అభివృద్ధిని మరిచి ,కేవలం కక్ష రాజకీయాలే టార్గెట్‌గా పాలన కొనసాగుతుందని ఇటువంటి చర్యలతో రాష్ట్ర ప్రగతి అంధకారంలోకి వెళుతుందని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని కాకొల్లువారిపల్లెలో వైసిపి ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ కాగడాల ప్రదర్శన జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి భారీగా మహిళలు తరలివచ్చి సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మండల కన్వీనర్ మధుసూదన్ రావు, మాజీ కన్వీనర్ వెంకయ్య నాయుడు, పోకా మహేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు కొల్లు రమణయ్య,చంద్రు పుల్లయ్య, తెలుగు యువత అధ్యక్షులు ముక్తి లక్ష్మీనారాయణ, జనసేన అధ్యక్షులు పటాన్ రసూల్ లు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుపై ఆధారాలు లేని అక్రమ కేసులు బనాయించి సైకానంద ఆనందం పొందుతున్న ముఖ్యమంత్రి రాజకీయ పతనానికి మార్గం చెల్లించుకుంటారని వారన్నారు. చంద్రబాబు క్షేమం కోరుతూ స్థానిక ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద 101 కాయ టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు, మహిళలు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు మహిళలు గ్రామస్థులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

వైసిపి పార్టీ భూస్థాపితం

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసనగా శనివారం కోవ్వూరు వీరాంజనేయ స్వామి గుడి వద్ద నుండి పాటూరు దావనమ్మను కాటు పాదు మీదుగా పెను బల్లి జొన్నవాడ కామాక్షమ్మ ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోల రెడ్డి దినేష్ రెడ్డి ఆదేశాల మేరకు పాదయాత్ర నిర్వహించినట్లు నెల్లూరు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మచ్చలేని నాయకుడిగా జైలు నుండి త్వరలో బయటికి వస్తారన్నారు వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులను హింసిస్తున్నారు వైసీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు త్వరలో మరొక వజ్రం బయటకు రాబోతుందన్నారు. ఒక్క చంద్రబాబు నాయుడు మీద పోలీసులు 100 మంది చంద్రబాబు నాయుడు తయారవుతున్నారన్నారు. ఈ పాదయాత్రలో పాల్గొన్న ప్రతి నాయకుడికి అభినందనలు తెలిపారు. అలాగే టిడిపి నాయకులు ఆయిత మల్లారెడ్డి ఎంపి శేషయ్య బత్తల హరికృష్ణ వీరేంద్ర చౌదరి జొన్నవాడ సర్పంచ్ కండిబోడు వెంకయ్య మాజీ దుత్తా అన్ని వర్గాలు దోమాయించుకున్నారన్నారు. దైవానుగ్రహం కోసం కోవూరు నుండి పాదయాత్ర చేసుకుంటూ ప్రజలకు చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు తెలియజేస్తూ పాదయాత్ర కొనసాగించినట్లుతెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమామహేష్ రావు సుబ్బారావు సింగర్ ప్రసాద్ గజ్జ నరసింహారావు కొత్తపల్లి వెంకటరత్నం తాళ్ల స్వామి మహేంద్ర దశరథ్ మండల పవన్ కళ్యాణ్ దుగ్గిరెడ్డి హరినాథ్ కొత్తపల్లి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ కొడవలూరు విడవలూరు కోవూరు ఇందుకూరుపేట బుచ్చిరెడ్డిపాలెం మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో సోమిరెడ్డి తప్పుడు చేష్టలకుపాల్పడుతున్నాడు
----- వైసిపి నాయకులు ఆరోపణ -----

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : సోమిరెడ్డి ఓటమి సర్వేపల్లిలో "ఐదవ సారి" కూడా ఖరారు కావడంతో తప్పుడు చేష్టలకు పాల్పడుతున్నారు సర్వేపల్లిలో వైస్సార్ సీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించేందుకు సోమిరెడ్డికుట్రలొసోమిరెడ్డిచేతకుంతా తప్పులతడకడమనిస్వర్వేపల్లి నియోజకవర్గ కేంద్ర మైన వెంకటాచలం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ని కలసిన నియోజకవర్గ వైస్సార్ సీపీ నేతలు నియోజకవర్గంలో వైస్సార్ సీపీ సానుభూతి పరుల ఓట్లు11291 తొలగించేందుకు టీడీపీ కుట్రలు చేస్తుందని, అలాగే టీడీపీ సానుభూతి పరుల అనర్హులు ఓట్లు నమోదు చేస్తున్నారని ఫిర్యాదు చేసిన నాయకులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులు పై కఠిన చర్యలు తీసుకోవాలని విన్నపం. తహసీల్దార్ కార్యాలయం వద్ద వైస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకటశేషయ్య యాదవ్ మాట్లాడుతూ సోమిరెడ్డి బ్రతుకంతాతప్పులు చేసి, ఆతప్పులు ఇతరులపై రుద్దడమేపనిగా అధికారంలో వున్నప్పుడు సోమిరెడ్డి అభివృద్ధిని విస్మరించి, అవినీతి సంపద కోసం అడ్డదారులు తొక్కడు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగా కాకాణి గోవర్ధనరెడ్డిచే అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ఓటమి తప్పదని సోమిరెడ్డి గ్రహించారు. వైస్సార్ సీపీ సానుభూతి పరుల ఓట్లుతొలగించి, టీడీపీ అనర్హుల ఓట్లు నమోదు చేయాలని కుట్రలు పన్నుతున్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వద్ద నీ అటలు సాగవని విషయాన్ని గుర్తు పెట్టుకో సోమిరెడ్డి కనుపూరు చెరువులో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని గగ్గోలు పెట్టిన సోమిరెడ్డి, తన ముఖ్య అనుచరుడు బుజ్జి నాయుడు ద్వారా కనుపూరు చెరువు లోనుంచి మట్టి తవ్వేస్తూ టిప్పర్ యాక్సిడెంట్ కావడంతో సోమిరెడ్డి కుట్రలు బట్టబయలు అయింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందిన విషయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు ... [illegible] ... ఈ కార్యక్రమంలో పలువురు వైస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

నారా చంద్రబాబు నాయుడు విడుదలై రావాలని ఫీటర్ ఫాల్స్
---- లూథరన్ చర్చిలో ప్రార్థనలు ----

విశాలాంధ్ర - రాపూరు : వెంకటగిరి నియోజకవర్గం, మాజీ శాసన సభ్యులు,మరియు వేకటగిరి ఇన్‌ఛార్జి కురుగుండ్ల రామకృష్ణ సూచన మేరకు ఆదివారం రాపూరులోనిలూథరన్ చర్చి(దిద్దర్లపల్లి)లో అధినేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు త్వరగా జైలు నుండి విడుదలై ప్రజల మధ్యకు రావాలని ఆయన ఆరోగ్యం బాగుండాలని ఆయనకు ప్రభువును రాపూరు మండల పార్టీ అధ్యక్షులు చల్లా దేవరాజు ఆధ్వర్యంలో ఘనంగా ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ... [illegible] ... తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా చిరాగ్ ఉత్సవం

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: ప్రముఖ యాత్ర స్థలమైన ఏఎస్ పేటలో శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ స్వామి దర్గాలో జరుగుతున్న గంధ మహోత్సవాలలో భాగంగా రెండవ రోజున చిరాగ్ ఉత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. దర్గా ఉపాసకులు చిరాగ్ పీఠాధిపతి ఎస్ జి ఎన్ హఫీజ్ పాషా ఆధ్వర్యంలో చిరాగ్ ఉత్సవం నిర్వహించారు. దర్గా దర్శనమైన ఉన్న పెద్ద కోనేరు లోపలి భాగంలో పెట్టిన దీపాలు ఉంచి వెలిగించారు. కాంతుల వెలుతుర్లు ఆ ప్రాంతంలో వెలుగులు నింపారు. దర్గా కూడా పైభాగాన ఉన్న పీఠాధిపతి కార్యాలయం ఆవరణలో ప్రత్యేక దీపాలంకరణ ఉత్సవం పీఠాధిపతి ఎస్ జి ఎన్ హఫీజ్ పాషా , ఉప పీఠాధిపతి జనీద్ పాషా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

అక్షర చైతన్యం 2పై వయోజనులకు ఓపెన్ స్కూల్ ద్వారా అంత్య పరీక్షలు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ఓపెన్ స్కూల్ ద్వారాఅక్షర చైతన్యం 2 ద్వారా మండలం లోని 36 పరీక్ష కేంద్రాలు నుండి వయోజనులకు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ ద్వారా అంత్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్ష కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి విజయ శేఖర్ మండల ఎంఇఓ కె వి సుబ్బారెడ్డి వయోజన విద్య సూపర్వైజర్ జి వెంకట రెడ్డి మండల కో-ఆర్డినేటర్ వెదుబలిమి రమణయ్య . పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు ఈ పరీక్ష కేంద్రాలకు ప్రత్యేక పరిశీలకులుగా ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ అధికారులు ఎం సిం హనిమామాలు విద్య అవసరంలాలకులు వి వెంకటేశ్వర్లు ఏపీఓ కె సురేష్ సూపర్వైజర్ ఆర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షించి ఈ అంత్య పరీక్షలను విజయవంతంగా నిర్వహించినందుకు ఉపాధ్యాయులకు సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలియజేసినారు.

మంత్రిచే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - మనుబోలు : వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేతులమీదుగా మనుబోలు మండలం వడ్లపూడి గ్రామ నికి చెందిన వట్టి విజయ్‌కు రెండు లక్షల రూపాయల చెక్కును శని వారం అందజేశారు గత ఆరు నెలల క్రితం విజయ్ పక్షవాతం వ్యాధి బారినపడి గురి కావడంతో యువ నేత బత్తల వెంకటేశ్వర రెడ్డి మంత్రి దృష్టికి తీసుకు వెళ్లగా ఆయన స్పందించి రెండు లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ను శనివారం అందజేశారు ... ఈ కార్యక్రమంలో ... పాల్గొన్నారు.

రాయలసీమ ఎత్తి పోతల పథకం పనులను తక్షణం ప్రారంభించాలి : బిజెపి జిల్లా నేత బోలా

విశాలాంధ్ర - మనుబోలు : శ్రీశైలం జలాశయం ఆధారంగా నిర్మించ బడుతున్న రాయలసీమ ఎత్తిపోతల పథకానికి నిధుల కొరతతో నిలిచి పోవడం ఉన్నారని బిజెపి జిల్లా నేత బోలా శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం ఈ సందర్భంగా బోలా శీను మాట్లాడుతూ తెలంగాణ సర్కారు 800. అడుగుల నీటిమట్టం నుంచి పాలమూరు -రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు వెటరన్ రన్ ప్రారంభించారని, ... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని ఆయన కోరారు.

కన్నుల పండుగగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: వినాయక చవితి పండుగ పురస్కరించుకున్న నంద రంగా శనివారం నగరంలో కోల హలంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం ... కన్నుల పండుగగా నిర్వహించారు. నగర వ్యాప్తంగా పలు వినాయక మండపాలను ... ఈ కార్యక్రమంలో ... పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోసం కసుమూరు దర్గాకు పాదయాత్ర

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: మాజీ ముఖ్యమంత్రి ,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26వ డివిజన్‌లోని తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు ... కసుమూరు దర్గా వరకు నిర్వహించిన పాదయాత్రలో పాల్గొని, సంఘీభావం ప్రకటించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ... ఈ కార్యక్రమంలో ... పాల్గొన్నారు.

సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - మర్రిపాడు: మర్రిపాడు మండల కేంద్రం సెంటర్లో నెల్లూరు హాస్పిటల్ నందు సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలకు వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి సేవా ఫౌండేషన్ సభ్యులు మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 150 మందికి పైగా వైద్య పరీక్షలుచేసిమందులుపంపిణీచేసినట్లు వెల్లడించారు. ఈ వైద్యశిబిరం నిర్వహించినదాతలకుప్రజలుకృతజ్ఞతలు తెలియజేశారు.

ఆదరణకేంద్రంలో అన్నదానం

విశాలాంధ్ర - విడవలూరు : వెంకటమ హేశ్వరి చారిటబుల్ ట్రస్ట్, విజయవాడ వాస్తవ్యులు కీర్తిశేషులు బారం సామాన్యం జ్ఞాపకార్థం వారి కుమారులు బారంగంగాధర్ వెంకటేశ్వరరావులు ఆదివారం బోగోలు మండలం ... ఆదరణ కేంద్రంలో అన్నదానం నిర్వహించారు. ... కృతజ్ఞతలు తెలిపారు.

బత్తుల పెదరామయ్యనివాళులు అర్పించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - వరికుంటపాడు: వరికుంటపాడు మండలంలోని అంకభూపాలపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తుల పెదరామయ్య (85)ఆదివారం అనారోగ్య కారణంగా మృతి చెందారు. బత్తుల పెదరామయ్య గతంలో లేబర్ సొసైటీ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. ... ఈ కార్యక్రమంలో ... నివాళులు అర్పించారు.

స్పందన వేదిక సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిర్వహిస్తున్న స్పందన, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 0861-2355678 నెంబరుకు ఫోన్ చేసి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఏడవిడతగా స్పందన కార్యక్రమంలో ప్రజలు నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తామని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసి సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు.

అపుస్మా సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : గుంటూరు జిల్లాలో అపుస్మా జనరల్ బాడీ సమావేశానికి ఎమ్మెల్సీలు కల్పలత రెడ్డి,పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి హాజరుకావడం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌సురేష్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ... అపుస్మా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ... ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్సీగా భవిష్యత్తులో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

విజయ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : బ్రైట్ రోడ్ సెంటర్‌లోని విజయ హాస్పిటల్ నందు శ్రీవత్స ఉమెన్ అండ్ చిల్డ్రన్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ప్రోగ్రామ్ ప్రయివేట్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ... ఈ కార్యక్రమంలో ... పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ బధిరుల దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : ప్రపంచ బధిరులదినోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఏపీలో భవనం నందు హియరింగ్ హ్యాండీకాప్డ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.కుమార్ అధ్యక్షతన బధిరుల ప్రపంచ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు మేయర్ పోట్లూరి స్రవంతి హాజరైనారు. ... ఈ కార్యక్రమంలో ... పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆర్యవైశ్య నాయకుడికి ఇంటూరి నాగేశ్వరరావు పరామర్శ

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య నాయకుడు, కందుకూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు మోదుగు వెంకటేశ్వర్లు, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. కందుకూరు లోని సంకల్పహాస్పిటల్‌లోచికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వెళ్లి వెంకటేశ్వర్లును పరామర్శించారు. ... పలువురు నాయకులు ఉన్నారు.

పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలు నెల్లూరులో
125 మందితో ఆహ్వాన సంఘం ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: డిసెంబర్ 15,16,17 తేదీలలో నెల్లూరు నగరంలో పిడిఎస్‌యు 23వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి అని 125 మందితో ఆహ్వాన సంఘం ఏర్పడింది ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 23వ మహాసభలు 2023 డిసెంబర్ 15,16,17 తేదీలలో జరుగునున్నాయి. ఈ మహాసభల నిర్వహణ కోసం ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశం ఆదివారం ఉదయం 11 గంటలకు నెల్లూరు నగరంలో దా జి వెంకట్ కుమార్ మెమోరియల్ హాల్లో జరిగింది. ... ఈ కార్యక్రమంలో ... పాల్గొన్నారు.

బిట్రగుంటలో వందేభారత్ రైలుకు ఘనస్వాగతం

విశాలాంధ్ర – బిట్రగుంట: బోగోలుమండలంబిట్రగుంటరైల్వే స్టేషన్లో ఆదివారంకేంద్ర ప్రభుత్వంప్రవేశపెట్టినవందేభారత్ రైలుకుఘనస్వాగతం లభించింది బిట్రగుంటరైల్వే స్టేషన్ అధికారులతోపాటువిశేషంగా తరలి వచ్చిన పాఠశాలవిద్యార్థులు బిజెపిశ్రేణులుమండలస్థాయి అధికాం అనధికారులు ప్రముఖులు,ప్రజలసందర్శనార్థం బిట్రగుంటలో ఆగినరైలుకు ఘన స్వాగతంపలికారుఅనంతరం పలువురుమాట్లాడుతూగత మెంతోఘన చరిత్ర కలిగిన బిట్రగుంటలోవందేభారత్ రైలును స్టాపింగ్ కల్పించాలని దశలవారీగా బిట్రగుంటప్రాధాన్యతను తగ్గించడంరైల్వేఅధికారులకు తగ దని నెల్లూరుజిల్లాతరఫునప్రాతినిథ్యంవహించిపార్లమెంటులో ఉన్నఎంపీలు బిట్రగుంటకు పూర్వవైభవంతెచ్చేందుకుకృషి చేయాలన్నారు పైకార్యక్ర మంలో మండలతాసిల్దార్ హేమంత్ కుమార్ ఎంపీడీవోసుబ్బారావు బిజెఐ నాయకులుపాఠశాలల విద్యార్థులుస్థానికప్రజలు పాల్గొన్నారు

మాజీ ఏఎంసీ చైర్మన్ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర – వరికుంటపాడు : ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీ అహ్మద్ జన్మదిన వేడుకలు తన స్వగ్రామమైన తిమ్మారెడ్డిపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు వైసిపి నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మండలంలోని పాపన్నగారిపల్లె గ్రామానికి చెందిన అంబటి రాజేష్‌యాదవ్ ఆయనకుస్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలోపలువురువైసీపీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

దోచుకో దాచుకో ఇదే జగన్‌రెడ్డి అవినీతి తత్వం

నీ జీవితమంతా మాయలు, మోసాలే - ముస్లింలంతా తెలుగుదేశం వైపే రిలే నిరాహారదీక్షలో ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర – కందుకూరు రూరల్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జీవితమంతా మా యలు, మోసాలేనని, అతనికి దోచుకోవటం దాచుకో వడం తప్ప ప్రజలపై ప్రేమ లేదని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసు విషయంలో, జగన్మోహన్ రెడ్డి అనే గజదొంగే, దొంగా దొంగా అని అరుస్తున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమఅరెస్ట్‌కు నిరసనగా, కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాల యం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 11వ రోజుకు చేరాయి. ముస్లిం మైనారిటీ కమిటీ, నూర్ భాషా నేతల ఆధ్వర్యంలో ఆదివారం దీక్షలు కొనసాగాయి. ముందుగా ఎన్టీఆర్ స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం, ముస్లిం సోదరులతో కలిసి నాగేశ్వరరావు దువా చేశారు. దీక్ష ముగింపు సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, వైసిపి అధికారంలోకి వచ్చాక జరుగుతున్న అవినీతి గురించి ప్రజలందరికీ బాగా తెలుసన్నారు. ఇసుక, గ్రావెల్, మద్యం, రేషన్ బియ్యం దందాలు, వ్యవసాయ మీటర్లు, జగనన్న కాలనీలు... ఇలా చెప్పుకుంటూ పోతే అన్నింటిలోనూ అవినీతి కనిపిస్తుందన్నారు. కానీ ఎలాంటి తప్పు చేయని చంద్రబాబు వైపు, వైసీపీ నేతలు వేలు చూపిస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అబద్ధపు హామీలతో ముస్లింల ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి, ఈ నాలుగేళ్లలో మైనారిటీలకు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. దుల్హన్ పథకానికి సవాలక్ష కండిషన్లు పెట్టారని, విదేశీ విద్య ఎటుపోయిందో కూడా తెలియదని, రంజాన్ తోఫా కావాలనే ఆపేశారని నాగేశ్వరరావు విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో లక్షలాదిమందికి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందజేస్తే, ఈ ప్రభుత్వంలో ఒక్కరికైనా రుణం అందిందా అని ప్రశ్నించారు. కందుకూరులో గత ప్రభుత్వ హయాంలో షాదీఖానాకు స్థలం మంజూరు చేస్తే, ఇప్పటివరకు ఎందుకు పునాది వేయలేకపోయారని నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించారు. కందుకూరులో ముస్లింలకు మీరు చేసిన మేలు ఏంటో చెప్పాలని సూటిగా అడిగారు. కందుకూరు నియోజవర్గంలో ముస్లింలంతా ఈ విషయాలపై ఒకసారి ఆలోచించుకొని, రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని నాగేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఫిరోజ్, మాబాషా, ఖలీల్, నాగూర్, రూబీ, జియావుద్దీన్, గౌస్, కరీం, జిల్లెల్ల మూడి మస్తాన్, తిరుపాలు, బాబు, రహంతుల్లా, జిలాని బాషా, మౌలాలి, ఖాజావలి, రసూల్ బి, పార్టీ నాయకులు చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణ పేరుతో ప్రజల నుండి దోపిడి

- వామపక్ష పార్టీల నేతల మండిపాటు

విశాలాంధ్ర – కావలి: విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజల నుండి దోపిడికి ప్రభుత్వం తెరతీసిందని వామపక్ష పార్టీలు మండిపడ్డాయి. పెరిగిన విద్యుత్ చార్జీలపై ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ నాయ కులు కే నాగరాజు, సిపిఎం పార్టీ నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ (ఎంఎల్) నాయకులు కే లక్ష్మిరెడ్డి, సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) నాయకులు కరవధి భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను అమలు చేస్తూ, ప్రజలపై భారాల మోపుతున్నదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలలో భాగంగానే కరెంటు చార్జీలను మన రాష్ట్ర ప్రభుత్వం పెంచుతున్నదన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పెద్దగా ఒరిగిందేమీ లేదని, సంక్షేమ పథకాల పేరుతో పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు లాగేసుకుంటున్నారని, రకరకాల పేర్లతో ప్రజల నుండి దోపిడీ చేస్తున్నారని ప్రభుత్వ విధానాలను తీవ్రంగా దుయ్య బట్టారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరెంటు చార్జీలు అనేకసార్లు పెంచి ప్రజలపై భారం మోపిందని, మరల ట్రూఆఫ్ చార్జీలు, ఇతర చార్జీల పేరుతో 100 రూపాయల వస్తున్న కరెంటు బిల్లు ఇప్పుడు సుమారు 300 అయిందని, 300 రూపాయల బిల్లు 600కు చేరిందని, అది చాలాక ఇప్పుడు మరల స్మార్ట్ మీటర్లు విధానం తీసుకొచ్చి మరో మోయలేని భారాన్ని ప్రజలపై మోపాలని చూస్తున్నదన్నారు. మన ముఖ్య మంత్రి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అదాని, జపం చేస్తూ పరిపాలన సాగిస్తున్నాడని తీవ్రంగా విమర్శిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని, ప్రజలపై బారాలు మోపవద్దని హితవు పలికారు. స్మార్ట్ మీటర్లు పెట్టే విధానం ఉపసంహరించుకోవాలని, గతంలో తెలుగుదేశం పార్టీ ప్రపంచ బ్యాంకు విధానాలలో భాగంగా విద్యుత్ ఛార్జీలను పెంచడంతో ప్రజలు తీవ్రమైన పోరాటాలు చేసి ఆ పార్టీని ఇంటికి పంపడం జరిగిందని, మీరు కూడా కరెంటు చార్జీలు పెంచితే అదే మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు మల్లి అంకయ్య, స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలు కే.శ్యామల, సిఐటియు నాయకులు పి.తిరు పాలు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు మానసిక స్థైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది: మంత్రి కాకాని

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: దివ్యాంగులకు అండగా వుంటూ వారిలో మానసిక స్థైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరి పై ఉందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ప్రాసెసింగ్ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని వెంకటాచలం వద్ద గల దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి, పునరావాస సాధికారత సమ్మిళిత కేంద్రం (కాంపోజిట్ రీజనల్ సెంటర్)లో భారతీయ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ అలింకో వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ప్రాసెసింగ్ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరు ణమ్మ, తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం. గురుమూర్తి లతో కలసి పాల్గొని 225 మంది విభిన్న ప్రతిభావం తులకు 38.71 లక్షల రూపాయల విలువగల 316 రకాల ఉపకరణ పరికరాలను పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లా డుతూ, భగ వంతుడు చేసిన చిన్నలోపం వలన కొం దరు దివ్యాంగులుగా పుట్టడం జరుగు తుందని, దివ్యాం గులకు అండగా వుంటూ వారిలో మాన సిక స్థైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత సమా జంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వివిధ కార్యక్రమాల నిమిత్తం గ్రామాలకు వెళ్లిన వ్పుడు ట్రై సైకిల్స్, వినికిడి పరికరాలు తదితర ఉపక రణాలు కావాలని చాలా మంది విభిన్న ప్రతిభావంతుల నుండి విజ్ఞ ప్తులు రావడంతో, వారి విజ్ఞప్తులను దృష్టిల్లో వుంచుకొని ఈ సంవ త్సరం మే మాసంలో అలింకో వారి సహకారంతో నియోజక వర్గ పరిధిలోని విభిన్న ప్రతిభావం తులను పరీక్షలు చేయించడం జరిగిం దన్నారు. తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి ఎంపీ నిధుల సహకారం భారతీయ కృత్రిమ అవయ వాల తయారీ సంస్థ అలింకో వారి సహకారంతో ఈ రోజు 225 మంది విభిన్న ప్రతిభావంతులకు 38.71 లక్షల రూపాయల విలువ గల 316 రకాల ఉపకరణాలను పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమన్నారు. తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం.గురుమూర్తి మాట్లాడుతూ, ఈ రోజు 225 మంది విభిన్న ప్రతిభావం తులకు వారికి అవసరమైన ఉపకరణాలను పంపిణీ చేయడం వలన వారి జీవితం మును పటికంటే మెరుగ్గావుంటుం దన్నారు. ఉపకం ణాలు పొందిన వారు వాటినిజాగ్రత్తగా ఉపయోగించు కున్నట్లైతే దైనందన జీవితంలో బాగా ఉపయోగపడతాయని తెలిపారు. భారతీయ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ అలింకో సిఇఓ రవిశంకర్ మాట్లాడుతూ, మంత్రి గోవర్ధన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు గురుమూర్తు సూచనల మేరకు భారతీయ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ద్వారా గత మే మాసంలో సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని విభిన్న ప్రతిభావంతులకు వైద్య పరీక్షలు నిర్వ హించి, అవసరమైన వారికి ఈ రోజు ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. దేశ వ్యాప్తం గా 74 దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి, పునరావాస సాధికారత సమ్మిళిత కేంద్రాలు వున్నాయని, అందులో నెల్లూరు దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి, పునరావాస సాధికారత సమ్మిళిత కేంద్రం ఒకటని, ఈ కేంద్రాల ద్వారా విభిన్న ప్రతిబావంతులకు భారతీయ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉపకరణాలను అందచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, భారతీయ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ అలింకో సిఇఓ రవిశంకర్, దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి, పునరావాస సాధికారత సమ్మిళిత కేంద్రం డైరెక్టర్ రాజ్ మణి పాల్, జిల్లా పరిషత్ సిఇఓ బి చిరంజీవి, వికలాంగుల శాఖ ఎడి అక్బర్ ఆలీ,ఆర్డీఏపిడిసాంబశివారెడ్డి,తహశీల్దార్‌కృష్ణ,ఎంపిడిఓ రమేష్, అధికారులు, మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

వైభవంగా దొరసానమ్మ అమ్మవారి గంధ మహొత్సవం

---- పగడ్బందీ ఏర్పాట్లు చేసిన ఈవో ----

విశాలాంధ్ర – అనుమసముద్రంపేట: నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన ఏ.ఎస్. పేటలో వెలసి ఉన్న శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాలో అమ్మవారి (దొర సానమ్మ) గంధ మహొత్సవం శనివారం అర్ధరాత్రి వైభవంగా జరిగింది. దర్గా బోర్డు అధికారి హుస్సేన్ పర్యవేక్షణలో దర్గా పీఠాధిపతి ఎస్‌జిఎన్ హఫీజ్ పాషా ఆధ్వర్యంలో గంధ మహొ త్సవం నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ముస్లిం మత పెద్దలతో అధికారులతో కలిసి స్థానిక మహల్ లో గంధం సుగంధ ద్రవ్యాలతో సాంప్రదాయబద్ధంగా గంధ కలశం లో పీఠాధిపతి హఫీజ్‌పాషా ఆధ్వర్యంలో ఆయన కుమారుడు ఉప పీఠాధి పతి జునేద్ పాషా కలిపారు . అంతకు ముందు దర్గా ఎస్టేట్ కార్యాల యం నుంచి ఈవో హుస్సేన్ భక్తులు, దాతలు , మరికొందరితో కలిసి బిందెలలో గంధాన్ని కలిపి మొద టగా దర్గాకు అనంతరం రెండు గంటల సమయంలో పీఠాధిపతి హఫీజ్ పాషా ప్రత్యేక ప్రార్థ నలు అనంతరం గంధ కలిశాన్ని తలపై ఉంచుకొని దర్గాకు ఫకీరుల దప్పు వాయిద్యాలు బాణాసంచా పేలుళు నవరంగి మేళాలు పూల పల్లకీలు, కొబ్బరి దివిటీల కాంతులు, పోలీసు బందోబస్తు మధ్య మహల్ నుంచి దర్గాకు గంధం తీసుకెళ్లారు. దారి పొడవునా భారికే ళ్ళ ఆవల వైపు నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గంధం తిలకి ంచారు. దర్గా లోపల గంధం శ్రీ హజరత్ వారి సమా ధికి పట్టించి భక్తులకు పంచిపెట్టారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అమ్మవారి గంధమహొత్సవం కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండే కాకు ండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భారీగా భక్తులు హాజ రయ్యారు.. ఇక్కడ భక్తులకు కావలసిన ఏర్పాట్లను వక్స్ బోర్డు అధికారులు పర్యవేక్షించారు.శాంతి భద్రతలకు ఇబ్బంది కలగకుండా భక్తుల రక్షణ కోసం డీఎస్పీ కోటారెడ్డి పర్యవేక్షణలో సిఐ రవి నాయక్, వేణులు ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ సిబ్బందితో పగడ్బందీ బందోబస్తు నిర్వహించారు.

ప్రమాదాలకు నిలయంగా కలికి హొటల్

విశాలాంధ్ర – కావలి : ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాయత్రీనగర్‌కు వెళ్లే ఉత్తర శివారు ప్రాంతం ప్రమాదాలకు నిల యంగా మారింది. అక్కడ ఏర్పాటుచేసిన కలికి హొటల్ వారు 20 అడుగులు రోడ్డును ముందుకు ఆక్రమించి నిర్మాణం చేపట్టడమే కాకుండా, రోడ్డు పై బంకును కూడా ఏర్పాటు చేసి మరో 10 అడు గుల రోడ్డు ఆక్రమిం చారు. హొటల్‌కి వచ్చే వాహనాలు పూర్తిగా రోడ్డు పై నిలపడంతో, హొటల్‌కు ఆనుకొని ఉన్న రోడ్డు పై వెళ్ళవ లసిన గాయత్రి నగర్ వాసులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రతి నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది. హొటల్ రద్దీ గా ఉన్న సమయంలో అటు వెళ్లాలంటేనే పాదచారులు, వాహన దారులు వణికిపోతున్నారు. ఈ రోడ్డున నలంద పాఠశాల, విఏఎస్ పాఠశాలలు కూడా ఉన్నాయి. ప్రతి నిత్యం 800 మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. జరగరాని ప్రమాదం జరిగక ముందే రోడ్డుపైకి వచ్చిన అక్రమ నిర్మాణాన్ని, బంకును మున్సిపల్ అధికా రులు తొలగించాలని, రోడ్డుపై వాహనాలు నిలిపి ప్రమాదాలకు కారణమవుతున్న వాహన దారులను పోలీస్ వారు హెచ్చరించాలని, హొటల్ పై తగు చర్యలు తీసుకోవాలని గాయత్రి నగర్ వాసులు కోరుతున్నారు.

వందే భారత్‌కు స్వాగతం పలికిన కంచర్ల రామయ్య

విశాలాంధ్ర – కందుకూరు రూరల్: అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వందే భారత్ రైలుకు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాం డెంట్ కంచర్ల రామయ్య సింగరాయకొండ రైల్వే స్టేషన్ లో స్వాగతం పలికారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన విజయవాడ, చెన్నై వందే భారత్ రైలుకు సింగరాయకొండలో స్వాగతం పలికేందుకు రామయ్య స్టేషన్ కు వెళ్లారు.అక్కడ కొండేపి నియోజకవర్గ బిజెపి నాయకులు, కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాం డెంట్ రామయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ రైలులో ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఒంగోలునుండి సింగరాయకొండ వరకు ప్రయాణిం చారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ సింగరాయకొండ రైల్వే స్టేషన్ 27 కోట్లతో ఆధునీకరణ చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రతి రైలు ఆగేటట్లు కృషి చేస్తామని చెప్పారు.రామయ్య మాట్లాడుతూ ఇక్కడ స్టేషన్లో పారిశుధ్యం లోపిం చిందన్నారు. విద్యుత్ లైట్లు ఎప్పుడు వెలిగించాలని ఆయన కోరారు .ఈకార్యక్రమంలో రైల్వే అధికారులు,ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ఓపిఎస్, సిపిఎస్ ముగిసిన అధ్యాయాలు అనటం దారుణం

- జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య

విశాలాంధ్ర – కావలి: పాత పెన్షన్ విధానం (ఓపిఎస్), కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రెండు ముగిసిపోయిన అధ్యాయాలు అని, ఇప్పుడు ఉన్నది గ్యారెంటీ పెన్షన్ స్కీమ్(జిపిఎస్) మాత్రమే అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిబొత్స సత్యనారాయణ మాట్లాడటం ఉపాధ్యాయులను దారుణంగా మోసం చేయట మేనని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య విమర్శించారు. మేము అధికారంలోకి వచ్చిన వారం రోజులకే సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ఉపా ధ్యాయులకు చెప్పి, ఇప్పుడు మాట మార్చడం అన్యాయమన్నారు. ఈ ప్రభుత్వానికి మాట తప్పడం, మడమ తిప్పటం అలవాటు అయిపోయినదని ఎద్దేవా చేశారు. ఉపాధ్యాయులు వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కొంతమంది ఉపాధ్యా యులు, ఉద్యోగులు వైయస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, వైయస్సార్ ఉపాధ్యాయ ఫెడరేషన్ అని కులాబి ,మానంతో ఫెడరేషన్లు తీసుకురావటం కొసమెరుపు అని అన్నారు.

ముస్లింల ద్రోహి జగన్మోహన్ రెడ్డి

- నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మాలేపాటి



విశాలాంధ్ర – కావలి: తెలుగుదేశం ప్రభుత్వంలో వచ్చేటువంటి దులహన్ పథకం, రంజాన్ తోఫా, దుకాన్ మకాన్ వంటి పథకాలను రద్దుచేసి ముస్లిం లకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్యాయం చేసి ముస్లింల ద్రోహిగా మిగిలిపోయారని నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కావలి నియోజకవర్గ టిడిపి పార్టీ కార్యాల యం వద్ద నియోజకవర్గ స్థాయిలోని ముస్లిం మైనారిటీ నేతలు, మైనారిటీ విభాగం సభ్యు లు, టిడిపి పార్టీ కుటుంబ సభ్యులతో 11వ రోజు రిలే నిరాహార దీక్షలు జరిగాయి. మైనారిటీ మహిళలు "జగన్ హటావో - చంద్ర బాబు బచావో", "మేము సైతం - బాబు కోసం", "సైకో పోవాలి- సైకిల్ రావాలి", "తెలు గుదేశం పార్టీ వర్ధిల్లాలి", "మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి", అంటూ నినాదాలు చేశారు. దీక్షలో పాల్గొన్నటువంటి ముస్లిం మైనారిటీ మహిళలు మాట్లా డుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ముస్లింలకు ఏమి చేశారంటూ ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో వచ్చేటు వంటి పథకాలు పూర్తిగా తొలగించారని, రాబోయే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీ ఓటర్లు అందరూ తెలుగు దేశం పార్టీ వైపే ఉం టారని స్పష్టం చేశారు. దీక్ష ముగింపు సందర్భంగా సుబ్బానా యుడు మాట్లాడుతూ ఈరోజు జరిగిన ముస్లిం మైనారిటీ మహిళ దీక్షకు అధిక సంఖ్యలో తరలివచ్చిన మైనారిటీ సోదరి, సోదర మణు లందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మునుపెన్నడూ ఇంత అధిక సంఖ్యలో ముస్లిం మహిళలు తరలి రాలేదని, వారి అభిమానానికి కృతజ్ఞతుడిగా ఉంటానని తెలిపారు. ముస్లిం మైనారిటీల ద్రోహి ఈ జగన్మోహన్ రెడ్డి అంటూ అభివర్ణించారు. కావలి పట్టణంలో అమృత పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఇంటికి తరిమికొట్టే బాధ్యత మనందరం తీసుకోవాలని పిలుపునిచ్చారు.

గోవిందనామస్మరణతోమార్మోగినబిలకూటక్షేత్రం

విశాలాంధ్ర – బిట్రగుంట: బోగోలుమండలంలో నికొండబిట్రగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి బిలకూటక్షేత్రం ప్రాంగణం ఆది వారంగోవింద నామస్మరణతో మారుమోగింది సమరసతఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నగరసంకీర్తన గిరిప్రదక్షణ హిందూ ధర్మసమ్మేళనానికి హాజరైన అశేషభక్తజనంతో ఆలయప్రాంగణం కిక్కిరిసింది కార్యక్రమానికి హాజరైనఅతిధులకుఆలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణఆలయమర్యాదలతో సాదరంగా స్వాగతంపలికాదు అనం తరంవిచ్చేసినవక్తలుహిందూ ధర్మపరి రక్షణఆలయాల ఆవశ్యక తలపైఉపన్యసించారు పై కార్యక్రమంలో నెల్లూరుద త్తాత్రేయ పీఠాధిపతిశ్రీమాతాఅనంతగిరి స్వామీజీ అఖిలభారతసహదర్మ జాగరణప్రముఖ్ ఏలేశ్యాంకుమార్ ఆధ్యాత్మి కప్రవచనకారిణి అనంతలక్ష్మి సామాజికమహిళా కార్యకర్తప సుపులేటిసుగుణమ్మ దేవస్థానంపాలకమండలిసభ్యులు విశేష సంఖ్యలోభక్తులు తదితరులు పాల్గొన్నారు

రాపూరు మండల నాయకులతో నేదురుమల్లి

విశాలాంధ్ర – రాపూరు: రాపూరు మండలంలోని 21 గ్రామ పంచాయతీలలోని ప్రజా నాయకులతో,నాయలతో, కార్యక ర్తలతో వైయస్సార్సీపి అభిమానులతో ఆది వారం వేంకటగిరి లోని నేదురుమల్లి నివాసంలోని ఎన్జిఆర్ భవనములో రాపూరుమం డలంలో వైయస్సార్సీపి పార్టీని బలోపేతం చేయుట కొరకు రా పూర్ మండలంలోని ఎంపిటీసీలు,జడ్పిటిసిలు, సర్పంచులు ఉపసర్పంచులు,రాపూరు మండలంలోని 21 గ్రామపంచాయ తీలలోని నాయకులు, కార్యకర్త లు వైయ స్సార్సీపి అభిమాను లకు సమావేశం ఏర్పరిచారు. ఈ సమావే శంకు ముఖ్య అతిథి గా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ కమ్యూ నిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెం కటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీనేదురుమల్లిరామ్‌కు మార్ రెడ్డి ఎన్నికల నగారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కార్య కర్తలు నాయకులు ఉద్దేశించి రామ్‌కుమార్ రెడ్డి మాట్లా డుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజ యానికి ప్రతి కార్యకర్త సైని కుల్లా పనిచేయాలన్నారు. ముఖ్య మంత్రగా వైయస్‌జగన్మో హన్‌రెడ్డినేత న్ననేస్తనిధులు విడుదల కార్యక్రమంలో వెంక టగిరి కి విచ్చేసిన సందర్భంలో వైఎస్ ఆర్సిపికి మరింత బలో పేతం జరిగింద న్నారు. తిరుపతి జిల్లాలోని 7 నియోజ కవర్గాలు వైయస్ ఆర్సీపీని గెలిపించుకోవ డంతోపాటు వెంకట గిరిలో అత్యధిక మెజార్టీతో గెలిపించి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కాను కగా ఇద్దామ న్నారు. వైఎస్ఆర్సిపి మరింత పటిష్ట తకు మండలాల వారీగా పార్టీ కార్యాలయా లను త్వరలో ప్రా రంభించినట్లు తెలిపారు. ఈ మేరకు వైఎస్‌ఆ ర్సిపి కార్యకర్తలు అభిమానులు సమిష్టిగా కృషిచేయాలని పిలు పునిచ్చారు.ఈ సమావేశంలో రాపూరు స్థానికులు ఎంఎల్‌సి మేరిగమొరళీధర్ రాపూరు మండల ప్రముఖులు పాపకన్ను మధురెడ్డి, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి,అద్వార్యాన మండల వ్యవ సాయ సలహ మండలి చెర్మన్ మరియుప్రము ఖపుణ్య క్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలకవర్గ మాజీ చెర్మ న్ నెల్లూరు రవీంద్రారెడ్డి, తిరు పతి జిల్లా పార్ల మెంట్ జిల్లా కార్యవర్గ స భ్యులు కయ్యూరి చెంచు రామి రెడ్డి,పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి,చెన్ను భాస్కర్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ న్ చిగురు పాటి ప్రసన్న, నల్లవ ల్ల వేంకట రమణా రెడ్డి,ఎం పిపి కుమ్మరి గుంట ప్రస న్న,వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచ లరెడ్డి, దందొలు నారా యణరెడ్డి లీలామోహన్ రెడ్డి, దుగ్గిరెడ్డినరసింహారెడ్డి, మాదమా లపిచ్చిరెడ్డి, చెర్లోపల్లి ప్రభాకరరెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఉమా మహేశ్వర రెడ్డి,తానంచర్ల బాలకృష్ణా, కోటీశ్వరరెడ్డి, గంగిశెట్టి వేంకటేశ్వర్లు, దమ్మాయి రమణ య్య, కొండ య్య, బుజ్జిరెడ్డి, ఏటూరి బ్రదర్స్ మొరళీ రెడ్డి, విజయ శేఖరరెడ్డి, సయ్యద్ సయాద్ ,జీప్ బాబు, గని, ఎంపిటీసిలు ,సర్పంచ్‌లు, మండలప్ర జానాయకులు, నాయకులు,అబి . మానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పురందేశ్వరిని విమర్శించే స్థాయి పోసానిది కాదు

- సిఎం కి దమ్ము, ధైర్యం ఉంటే బిజెపిని విమర్శించి చూడాలి
మద్యం ఆదాయాన్ని ప్రశ్నిస్తే విమర్శలు చేస్తారా?: బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్

విశాలాంధ్ర – కావలి: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని విమర్శించే స్థాయి వైసీపీ నేత పోసాని కృష్ణ మురళి కృష్ణ ది కాదని, అతను ఒక భేవర్స్, ఒక లఫూట్ గాడని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్ ఘాటుగా విమర్శించారు. ఆదివారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు జిల్లా మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ కుమార్, కావలి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం తో కలసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీ చేత మాట్లాడించే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే బి.జె.పి పార్టీ ని విమర్శించి చూడాలని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు గతంలో బిజెపి నేషనల్ జనరల్ సెక్రటరీగాను, పలు రాష్ట్రలుకు ఇంచార్జ్ లుగా, పార్టీకి విశేష సేవలు అందించడమే కాక, ఐక్యరాజ సమితిలో తమ వానిని వినిపించి శభాష్ అనిపించుకున్న ఎన్టీఆర్ తనయరాలుగా గుర్తింపు ఉందన్నారు. అలాంటి నాయుకురాలుపై పోసాని కృష్ణమురళి అర్ధం పర్ధం లేని విమర్శలు చేయటం తగదన్నారు. మద్యం విక్రయాలలో రాష్ట్రంలో రూ.61వేల కోట్ల రాబడి వస్తుండగా, రూ.30 వేల కోట్లు మాత్రమే ప్రభుత్వ ఖజానానికి జమ చేస్తూ, మిగిలిన రూ.31 కోట్లు ఎక్కడకు వెల్తున్నాయని పురందేశ్వరి ప్రశ్నించినందుకు సమాధానం చెప్పలేని ఈ వైసీపీ నాయకులు పోసాని ద్వారా విమర్శలు చేయడం జరిగిందన్నారు. మద్యం విక్రయాలలో లూటీ చేయడం వాస్తవం కాదా? అని ప్రశ్నించి, సిబిసిఐడి విచారణ జరిపించాలని ఆమె కోరడం జరిగిందని అన్నారు. ఈ విచారణ చేపడితే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని మీడియా పూర్వకంగా ప్రశ్నించిన పురందేశ్వరి మాటలకు సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం లేక చోట మోటా లుచ్చా వెధవ అయినా పోసాని కృష్ణ మురళీ చేత జగన్ స్క్రిప్ట్ రాసి చదివించాడని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి మోడీని, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ని కాళ్లు పట్టుకొని రావడం, ఇక్కడికి వస్తే మా పార్టీని, పార్టీ నాయకులను విమర్శించడం తగదని హితవు పలికారు. మోదీ, అమిత్ షాను విమర్శిస్తే ఒకలా, పురందేశ్వరి విమర్శిస్తే ఒకలా కాదన్నారు. బిజెపి సిద్ధాంతాలకు అణుగుణంగానే పురందేశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలు గా నియమించారని, పురందేశ్వరి పై విమర్శలు చేస్తే ఊరుకొనేది లేదని హెచ్చరించారు. ఆ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా కేంద్రాలను ఎందుకు ప్రభుత్వం పరిశీలించటం లేదని, అక్కడ మౌళిక వసతులు ఉన్నాయా? లేదా? ఎందుకు ప్రజలకు వివరించటం లేదని ప్రశ్నించారు. ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియా, మద్యం మాఫియా, ల్యాండ్ మాఫియా లకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ నాయకులు మారిపోయారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మురళి కృష్ణ నాయుడు, కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుపతి స్వామి, ప్రధాన కార్యదర్శి మంద కిరణ్, పరుసు వెంకటేశ్వర్లు, ఉదయలక్ష్మి, వెంకటరెడ్డి, భాస్కర్, బెల్లంకొండ మాల్యాద్రి, వేణు, కుట్టుబోయిన మాధవరావు, కిరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తీర్చాలని ఆందోళన చేపట్టిన మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర – కావలి: ఏఐటియుసి అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి మల్లి అంకయ్య, సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పోర్తి నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సమితి పిలుపు మేరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా ఈరోజు ఆందోళన కార్యక్రమం నిర్వహించి మానవహారం చేపట్టడం జరిగిందన్నారు. సెప్టెంబరు 25న జిల్లా కలెక్టర్ కి వినతిపత్రాలు అందజేస్తామని, సెప్టెంబరు 26న రీజనల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కావలి పురపాలక సంఘం నందు కార్మికుల సమస్యలపై గతంలో అనేక మార్లు విన్నపములు ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ పెండింగ్ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆ హామీని మరచిపోయారని విమర్శించారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలని, జి.పి.ఎఫ్. ఖాతాలను ఓపెన్ చేయాలని, పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు, స్కూల్ స్వీపర్లకు వేతనాలు పెంచాలని, డైలీవేజ్ కార్మికులను ఆప్కాస్ నందు చేర్చాలని, డైలీవేజ్ కూలీల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, యు.ఎ.ఎన్. నెంబరుకు కార్మికుల ఆధార్ లింకు చేయాలని, ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు అందరికీ కొబ్బరినూనె, సబ్బులు, చెప్పులు, యూనిఫాం ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన కారణంగా తొలగించిన కార్మికుల ఇ.పి.ఎఫ్. సెటిల్మెంట్ చేయాలని, అలాగే వారి స్థానంలో వారి పిల్లలను ఆప్కోస్ పెట్టకోవాలని, ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు ప్రభుత్వ జి.ఓ. ప్రకారం జీతాలు ఇవ్వాలని, కావలి పట్టణ జనాభా, విస్తీర్ణం మేరకు తగిన సిబ్బందిని తీసుకోవాలని కోరుతున్నామన్నారు. పర్మినెంట్ వర్కర్ల చిన్న చిన్న సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, పట్టణ అధ్యక్షుడు, యెండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి తన్నీరు వెంకటేష్, ప్రభావతి, రాజేష్, గుంజి అంకయ్య, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



విశాలాంధ్ర – కావలి: సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రవి నర్సింగ్ హెూమ్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కావలి, జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి సహకారంతో జి.వంశీ, బి.శ్రీనాధ్, జి.హజరత్, ఐ.శివ రఘు నాథ్, బి.భాగ్యరాజ్, జి.అనీల్ కుమార్, యన్ నరేష్, యమ్ సుజన్, టి.శివకుమార్, యమ్.క్రిష్ణ కిశోర్ ల దాతృత్వంతో స్థానిక శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల నందు ఆదివారం న్రివహించిన 6వ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్.పి.శివ ప్రసాద్, డాక్టర్ సుధీర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొని సేవలందించడం తమకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు సంయుక్త సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవి కుమార్, శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, మాలకొండయ్య, సంస్థ సభ్యులు యమ్ అజీత్ బాబు, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నుండి కామయ్య, రెడ్ క్రాస్ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రఫీ, ఖాదర్ బీ, హరినాద్ రెడ్డి, నారాయణ, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

భర్త చేతిలో భార్య బలి

విశాలాంధ్ర – నెల్లూరు : తాళి కట్టిన భర్త భార్యను కిరాతకంగా రోకలి బండతో తలపై గట్టిగా కొట్టి హతమార్చిన ఘటన కలువాయి మండలంలోని తోపుగుంట ఎస్సీ కాలనీలో చోటుచేసుకుంది. మృతురాలు అపర్ణ (37) తల్లి తెలిపిన వివరాల మేరకు. శనివారం వినాయక నిమజ్జనంలో తన అల్లుడు ప్రభు కి వేరే వ్యక్తికి గొడవ జరిగితే అల్లుడికి సర్ది చెప్పి ఇంటికి తీసుకొచ్చామని .దాన్ని మనసులో పెట్టుకున్న ప్రభువు నా వైపు మద్దతు ఇవ్వలేదని భార్య ఆపన్న. అత్త తో గొడవకు దిగాడని. కొంచెం సేపు సర్దుబాటు అయిన తర్వాత. అందరూ నిద్రలోకి జారుకున్న సమయంలో ప్రభు అపర్ణపై దాడి చేసి చున్నీతో నోరు అదిమీ రోకలి బండతో తలపై కొట్టడంతో అపర్ణ అక్కడికక్కడే మృతి చెందింది. తర్వాత ప్రభు అక్కడి నుంచి పరారయ్యాడు. నిద్ర లేచిన మృతరాలి తల్లి తన కుమార్తెను అల్లుడు చంపేసిన విషయం తెలుసుకొని చుట్టుపక్కల వారికి చేపడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న కలువాయి ఎస్సై మహేంద్రా మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు